MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



GHMC hmda Growing Global TS-bPASS

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 9 -04-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# వాహ్వా...ట్రైబల్ మ్యూజియం ...!

- పిఓ రాహుల్ కు గవర్నర్ అభినందనలు
- మ్యూజియంను ప్రారంభించిన గవర్నర్
- గిరిజన సాంప్రదాయ స్వాగతం
- గిరిజన సంస్కృతి గొప్పది : గవర్నర్ జిష్ణుదేవ వర్మ



2లో

భద్రాచలం : భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియంను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ వర్మ లాంఛనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవ వేడుకకు హాజరైన రాష్ట్ర గవర్నర్ కు ఐటీడీఏ వద్ద గిరిజన సంప్రదాయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ ట్రైబల్ మ్యూజియంను సందర్శించారు. గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ట్రైబల్ మ్యూజియంలో ఏర్పాటు చేసిన వివిధ వస్తువులను చూసి గవర్నర్ ఐటీడీఏ పీవో

## ఇద్దరిని బలి తీసుకున్న ఈత సరదా

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఈత సరదా ఇద్దరి ప్రాణాలను బలితీసుకుంది. శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని శామీర్‌పేట పెద్ద చెరువు కాల్వ వద్ద ఈ ఘటన మంగళవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం కూకట్‌పల్లి ఆల్విన్ కాలనీ ఎల్లమ్మబండ కు చెందిన పదిమంది స్నేహితులు జిప్టోలో డెలివరీ బాయ్స్ గా పనిచేస్తున్నారు. మంగళవారం శామీర్‌పేట కట్ట మైసమ్మ ఆలయం వద్ద దావత్ చేసుకుందామని వచ్చారు. అమ్మవారి దర్శనం అనంతరం శామీర్‌పేట చెరువు కాలువ వద్ద వంట వండుకొని విందు ఆరగించారు. అనంతరం కృష్ణ(34), యశ్వంత్(24), ప్రవీణ్ లు సరదాగా ఈత కోసమని కాలువలో దిగారు. కృష్ణ, యశ్వంత్‌లకు ఈతరాకపోవడంతో కొంచెం లోపలికి వెళ్లి నీట మునిగిపోయారు. ఈ విషయాన్ని గుర్తించిన స్నేహితులు ప్రవీణ్, విష్ణు బయటికి తీసుకురావడానికి ప్రయత్నించారు. యశ్వంత్ దొరికాడు కాని అప్పటికే అతడి మృతి చెందాడు, కాగా కృష్ణ నీటిలో గల్లంతు కావడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కృష్ణను గజ ఈతగాళ్ల సహాయంతో వెలికితీశారు. కృష్ణకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కృష్ణ ఆంధ్రప్రదేశ్ నుంచి బతుకు దెరువు కోసం నగరానికి వచ్చారు.

## దక్షిణ భారతదేశంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేస్తాం

- పపంచ దేశాల్లో భారత దేశ ఘనత కీర్తిని పెంచింది ప్రధాని మోడీనే......
- భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అర్బన్ నూతన అధ్యక్షులుగా వనపల్లి శ్రీనివాస్ రెడ్డి బాధ్యతల స్వీకరణ
- భారతరత్న అటల్ బిహారీ వాజపేయ్ శత జయంతి ఉత్సవాల రాజ్యసభ ఎంపీ జాతీయ ఓబీసీ చైర్మన్ డాక్టర్ లక్ష్మణ్ కీలక వ్యాఖ్యలు

2లో



# వాహ్వా...ట్రైబల్ మ్యూజియం..!





రాహుల్ ని ప్రత్యేకంగా అభినందించారు. భావితరాలకు ఇవి ఎంతగానో ఉపయోగ ̆పడతా యని గవర్నర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా ట్రైబల్ మ్యూజియంను ఆధునికరించాలని ఐటిడిఎ పిఓను కోరారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలకు సంబంధించిన కళాఖండాలను తయారు చేస్తున్న గిరిజనులకు వాటిని సందర్శకులకు విక్రయించి ఉపాధి అవకాశాలు కల్పించుకునేలా చొరవ చూపాలని ఆయన అధికారులకు సూచించారు. ట్రైబల్ మ్యూజియం వద్ద ఏర్పాటు చేసిన వివిధ రకాల మట్టి ఇల్లులు, ట్రెడిషనల్ హౌస్ లు వీక్షించి గవర్నర్ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆదివాసి గిరిజన మహిళలు తయారుచేసిన గిరిజన వంటకాలను చవిచూసి మరల భద్రాచలం వచ్చినప్పుడు తప్పనిసరిగా గిరిజన వంటకాలను తనివి తీర భోజనం చేస్తానని ఆయన మహిళలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఐటీడీఏ పీవో బి.రాహుల్, ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఐటీడీఏ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**టేకులపల్లి,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, టేకులపల్లి మండలం, కోయగూడెం గ్రామం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన ఇండ్లకు నేడు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య, భద్రాద్రి జిల్లా కలెక్టర్ జీతేష్ వి పటేల్, ఐటీడీఏ పీవో రాహుల్ లు ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అతి త్వరలో మండల పరిధిలోని అన్ని గ్రామాలలో అర్హులైన ప్రతీ ఒక్క కుటుంబానికి ఇండ్లను మంజూరు చేయిస్తామని ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిజమైన పేదవాళ్ళని గుర్తించి పారదర్శకంగా ఎంపిక పక్రియ నిర్వహించి వారికీ ఈ పథకాన్ని అందజేసే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్ ఉమా, తహసిల్దార్ నాగ భవాని , డి.ఎస్.పి చంద్ర భాను,ఎంపీడీఓ రవీందర్,ఎంపిఓ గణేష్ గాంధీ, సీ ఐ తాటిపాముల సురేష్ , ఎస్సై లు పోగుల సురేష్, శ్రీకాంత్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవా నాయక్, నాయకులు ఈది గణేష్, మోకాళ్ళ పోశాలు, రెడ్యానాయక్, వీరభద్రం, బండ్ల రజినీ - శ్రీనివాస్, శశికల, సరిత, రజియా, రాందాస్ ఖానా,సుధాకర్, బానోత్ సురేందర్,సుభాష్ చంద్ర బోస్,సామినేని సాయి,శివాజీ, జాల గణేష్,వినయ్, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# దక్షిణ భారతదేశంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేస్తాం



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కేంద్ర బిజెపి ప్రభుత్వ హయాంలోనే భారతదేశం ప్రగతి పథంలో ముందుకు సాగుతూ ప్రపంచ దేశాల ముంగిట్లో భారతదేశ కీర్తిని పెంపొందించిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీదేనని రాజ్యసభ ఎంపీ జాతీయ ఓబీసీ చైర్మన్ డాక్టర్ లక్ష్మణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా అర్బన్ మాజీ అధ్యక్షులు, సభాధ్యక్షులు సామ రంగారెడ్డి  రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సురాబాద్ డివిజన్ ఎం.ఎన్.రెడ్డి గార్డెన్ లో నిర్వహించిన భారతరత్న అటల్ బిహారీ వాజపేయ్ శత జయంతి ఉత్సవాలలో భాగంగా భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అర్బన్ నూతన అధ్యక్షులుగా వనపల్లి శ్రీనివాస్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరణ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు జాతీయ ఓబీసీ చైర్మన్ డాక్టర్ లక్ష్మణ్ , జాతీయ నాయకులు మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ , చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, పేరాల శేఖర్ జి, కాసం వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, ఎమ్మెల్సీలు ఏవిఎన్ రెడ్డి, మల్కా కొమురయ్య తదితర ముఖ్య ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్యసభ ఎంపీ, జాతీయ ఓబీసీ చైర్మన్ డాక్టర్ లక్ష్మణ్, ఎంపీ ఈటెల రాజేందర్ లు మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17ఉవ్వెత్తున జారుతున్న సమయంలో గోల్కొండపై కాషాయ జెండా ఎగురవేసిన వ్యక్తి శ్రీనివాస్ రెడ్డి పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్తగా గుర్తింపు పొందారన్నారన్నారు. క్రమశిక్షణ గల కార్యకర్తలకు బిజెపి పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుంది అనడానికి శ్రీనివాస రెడ్డి హనుమాన్ జిల్లా అధ్యక్ష పదవి అందుకు నిదర్శనం అన్నారు. భారతదేశంలో నరేంద్ర మోదీ నాయకత్వంలో 20 రాష్ట్రాలలో కషాయం జెండా ఎగరవేయడంలో కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమపాలనేనన్నారు. భారతదేశవ్యాప్తంగా  వికాసంతోపాటు నివాసం అని నినాదంతో ముందుకు ముందుకు వెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఒక్క ఓటుతో పదవి పోయిన వక్రమార్గంలో పదవి కాపాడుకోలేదని, మళ్ళీ జనాల ముందుకు వెళ్లిన వాజపేయి రాజకీయ చరిత్రలో విజయం సాధించి బిజెపి చరిత్ర సృష్టించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను డైరెక్టుగా జనాల ఖాతాలలో వేసిన వ్యక్తి మోడీ ప్రజాసంక్షేమ దక్షకుడిగా చరిత్రలో నిలిచిపోతారన్నారు. భారతదేశంలో పేదలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు స్వయంగా అందాలనే లక్ష్యంతో మధ్యన దళారులు లేకుండా దళారులతో పథకాలు పక్కాదారిలో పడకుండా నేరుగా పేదల ఖాతాలోనే జమ చేసిన ఘనత మోడీదేనన్నారు. మోడీ నేతృత్వంలో పేదవారికి పక్క ఇళ్లు ఇవ్వాలని మోడీ ధ్యేయమని, మూడవ సారి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడు సాహస నిర్ణయాలు తీసుకున్నారన్నారు. వోక్స్ బిల్లు, ఒకదేశం ఒక ఓటు, ప్రజా సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందని ఆయన తెలిపారు.



# బాలామృతాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం

ఎంపీడీవో విజయలక్ష్మి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలంలో ఎంపీడీవో ఆఫీసు నందు ఐ సి డి ఎస్ మునుగోడు సిడిపిఓ లావణ్య ఆధ్వర్యంలో పోషణ పక్షం పోషణ అభియాన్ కన్వెన్షన్ మీటింగ్ కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగింది 8.4.25 నుండి 22.4.25 వరకు మండలంలోని అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడ్ కార్యక్రమమును నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎంపీడీవో విజయలక్ష్మిమాట్లాడుతూ గర్వవతులు బాలింతలు 6- నెలల నుండి ఆరు సంవత్సరాల పిల్లలు పోషకాహారానికి లోపానికి గురికాకుండా ఉండాలంటే అన్ని పోషక విలువలతో కూడిన అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య లక్ష్యమని భోజనాన్ని వినియోగించుకోవాలని బాలామృతాన్ని చిన్న పిల్లలకు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఏస్ ఏ ఎం ఎం ఎ ఎం పిల్లలను పర్యవేక్షణ చేసి నార్మల్ గ్రోత్ వచ్చేవరకు వారికి పౌష్టికాహారాన్ని అందించాలని అన్ని విటమిన్స్ తో కూడిన బలమైన హారాన్ని తీసుకొని కిశోర బాలికలు రక్తహీనత నుండి అధిగమించాలని మాట్లాడారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ గారు విజయేందర్ హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ ఏపిఎం పద్మ సూపర్డెంట్ మనోహర్ ఏ సి డిపో వెంకటమ్మ సూపర్వైజర్ సునీత తదితరులు పాల్గొనడం జరిగింది.

# దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మండలంలోని నరసింహ సాగర్, మొట్లగూడెం,మల్లూరు గ్రామాలలో సోమవారం వడగండ్ల వానలు,ఈదురు గాలులతో దెబ్బతిన్న వరి పంటలను మంగళవారం ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ, వ్యవసాయ, రెవెన్యూ అధికారులు మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు.మూడు రోజుల పాటు రెవెన్యూ,వ్యవసాయ అధికారులతో స్పెషల్ టీమ్ లను ఏర్పాటు చేసి నష్టం వాటిల్లిన పంటలను పరిశీలించి నివేదిక ఏర్పాటు చేసి మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం నుండి నష్ట పరిహారం అందే విధంగా చూస్తామని రైతులకు హామీ ఇచ్చారు.అడిషనల్ కలెక్టర్ వెంట తహసీల్దార్ తోట రవీందర్, ఎంపీడీఓ భద్రు నాయక్,ఎంపీఓ మమత,ఏఓ చేరాలు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



# గ్రామీణ పేదల వ్యతిరేక విధానాలపై మే 20 న నిర్వహిస్తున్న గ్రామీణ హర్తాళ్ ను జయప్రదం చేయండి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా

**భువనగిరి 08(క్రైమ్ మిర్రర్):** నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న గ్రామీణ పేదల వ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20 న నిర్వహిస్తున్న " గ్రామీణ హర్తాళ్ " ను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 4 లేబర్ కోడ్స్ అమలు చేయాలనే మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఇప్పటికే కార్మిక సంఘాలు అఖిల భారత సమ్మెకు పిలుపునిచ్చాయని ఈ సమ్మెకు అనుసంధానం చేస్తూ గ్రామీణ హర్తాళ్ కు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు నిచ్చిందని తెలియజేశారు. కార్మిక కోడ్స్ అమలైతె గ్రామీణ పేదలు నయా బానిసలుగా దిగజారి పోతారని అన్నారు. మార్చి 27న కేంద్ర ప్రభుత్వ రూరల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ ఉపాధికి రోజు వేతనాలు నిర్ణయిస్తూ రాష్ట్రాలకు ఉత్తర్వులు ఇచ్చిందని కానీ ఉపాధి హామీ చట్టానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం వేతనాలు నిర్ణయించిందని అన్నారు. చట్టప్రకారం ఆయా రాష్ట్రాల కనీస వేతనాలు కంటే తక్కువ ఉండకూడదని ఉన్న కేంద్ర ప్రభుత్వం కేరళ రాష్ట్రంలో కనీస వేతనం రోజుకు రూ. 800 ఉండగా, తెలంగాణ రాష్ట్రంలో అనేక వ్యవసాయక పనులకు 400 పైగ కనీస వేతనం ఉంటుంది. మట్టిపనులకు 500 రోజు వేతనాలు ఉన్నవి. ఉపాధిహామీలో అత్యధికం మట్టి పనులే ఉంటాయని అన్నారు. దీనికి అనుగుణంగా చూస్తే రాష్ట్రంలో ఉపాది హామీలో కనీస కూలి 600 రూపాయలుండాలని అన్నారు. బీజేపీ ప్రభుత్వం వచ్చాక ఉపాధిని బలహీన పరిచే ప్రయత్నం చేస్తోందని, బడ్జెట్ కోతలు, వేల కోట్లు వేతన బకాయిలు, పనులు ఇవ్వకపోవటం, రెండు పూటలా




హాజరు, ఆధార్ చెల్లింపులు , 40 శాతం మిటీరియల్ కు అవకాశం కల్పించడం ద్వారా కాంట్రాక్టర్లకు మేలు చేయడం లాంటి చర్యలు చట్ట విరుద్ధం తీసుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఉపాధి హామీ చట్టానికి మోదీ ప్రభుత్వంమే పెద్ద శత్రువుగా మారిందని విమర్శించారు. గ్రామీణ ధనిక వర్గం, ఆధిపత్య కులాలు ఉపాధిహామీకి వ్యతిరేకంగా ఉన్నారరని అన్నారు. మోదీ సర్కారు అంటేనే గ్రామీణ ప్రాంతాల్లో ధనిక వర్గం, ఆధిపత్య కులాల కలయికే కాబట్టి వేతనాలు పెంచకుండా బహీనపరిచి ఉపాధి హామీ చట్టం లేకుండా చేయాలని చూస్తున్నారని. ఈ కుట్రలను తిప్పి కొట్టడానికి మే 20న గ్రామీణ హర్తాళ్ లు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ సమావేశం రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల్ల పెంటయ్య, గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు గుంటోజి శ్రీనివాస్ చారి, కూకుట్ల చొక్కాకుమారి, జిల్లా కమిటీ సభ్యులు బోయ యాదయ్య, కొండపురం యాదగిరి, చింతకాయల నర్సింహ, మానే సాలయ్య, కొమ్ము అంజయ్య, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, సిలువేరు ఎల్లయ్య, యాట బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పదవి వ్యామోహ పిశాచి...

370 ఆర్టికల్ (35 A ) లతో దేశ సమైఖ్యతకు భంగం కలిగించింది..

బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** ప్రధాని మోదీ పదవి వ్యామోహ పిశాచి అని రష్యా అధినేత పుతిన్ వలే నియంతల దేశాన్ని పాలించాలని ప్రయత్నం చేస్తున్నాడని డీలిమిటేషన్ పేరుతో దేశ సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగించేందుకు ప్రయత్నం చేస్తున్నారని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. పదేళ్లు కేంద్రంలో రాష్ట్రములో అధికారానికి దూరం కాగానే కాంగ్రెస్ పార్టీ అడ్డదారిలో అధికారంలోకి రావడానికి కర్ణాటకలో ఐదు గ్యారంటీల పేరుతో తెలంగాణాలో ఆరు గ్యారంటీల పేరుతో ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక హామీలు అమలు చేయక చతికిల పడిందని అనంతరం జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో ఏడు గ్యారంటీల పేరుతో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎనిమిది గ్యారంటీల పేరుతో ముందుకెళ్ళితే మహారాష్ట్ర, ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్ చేతిలో గాడిద గుడ్డు పెట్టారని ఏద్దేవా చేశారు. తెలంగాణాలో ఆరు గ్యారంటీల అమలుకై ప్రశ్నించే ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నియంతలా మారి తప్పుడు కేసులు బనాయిస్తుందని అన్నారు. కానీ భారతీయ జనతా పార్టీ ఏరోజు కూడా అధికారంలోకి రావడానికి అడ్డదారులు తొక్క లేదని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అంశాలు తూ.చ. తప్పకుండా అమలు



చేస్తున్నామని అన్నారు. మతం పేరుతో ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఎనిమిది మంది ఎంపీలు గెలిచిన రాష్ట్రానికి తెచ్చిన నిధులు గుండు సున్నా అని వ్యాఖ్యానించడం సిగ్గుచేటని అన్నారు. ఇటీవలే కాంగ్రెస్ పార్టీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వంతో సఖ్యతగా ఉండడం వల్లే పది నెలల్లో 50 వేల కోట్లు నిధులు తేగలిగామని చెప్పిన విషయం పిసిసి అధ్యక్షుడు గుర్తెరగాలి అన్నారు. 11 ఏళ్ల బిజెపి పాలనలో దేశంలో ఎక్కడ కులాల మధ్య మతాల మధ్య ఘర్షణలు జరగలేదని అన్నారు.బిజెపి అంటేనే జాతీయవాద పార్టీ అని కాంగ్రెస్ పార్టీ మాత్రం జాతీయ సమగ్రతకు భంగం కలిగించే పార్టీ అని అందుకే స్వాతంత్ర్యం అనంతరం 370 ఆర్టికల్ (35%ూా%) లాంటివి భారత రాజ్యాంగంలో బలవంతంగా చొప్పించి 1975లో ఏమర్జెన్సీ విధించి సెక్యులర్ అనే పదం జోడించి 75 ఏళ్లుగా జాతీయ సమైక్యతకు భంగం కలిగిస్తే వాటిని రద్దు చేసి దేశంలో శాంతి, భద్రతలను నెలకొల్పిన దమ్మున్న నాయకులు నరేంద్రమోదీ అని వారి నాయకత్వంలో బిజెపి దినదినాభివృద్ధి చెందితే కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేక చౌకబారు విమర్శలు చేస్తుందని అన్నారు..



# హనుమాన్ శోభాయాత్ర కరపత్రాల ఆవిష్కరణ

**సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 08(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో ఈనెల 12 తేదీన శనివారం రోజున సాయంత్రం 4 గంటలకు జరిగే హనుమాన్ శోభయాత్ర కరపత్రాలను స్థానిక ఎస్సై జగన్ అన్నపూర్ణేశ్వరి ఆశ్రమ నిర్వాహకులు శ్రీ శంకరనంద స్వామి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై జగన్ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శోభాయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలని శోభాయాత్ర నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు వీర హనుమాన్ భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

# కుర్తి గ్రమంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**పిట్లం క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం చిల్లర్గీ సొసైటీ పరిధిలోని కుర్తి గ్రమంలో మంగళవారం యాసంగి వడ్ల కొనుగొలు కేంద్రాన్ని సొసైటీ నాయకులు,అధికారులు,కలిసి ప్రారంభించారు.అనంతరం అదికారులు మాట్లాడుతూ....అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండి వడ్లు తడవకుండా చూసుకోవాలి.అలాగే ప్రభుత్వం నిర్ణయించిన తేమశాంతం ప్రకారం వడ్లను ఎండబెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ దకూరి వెంకటరెడ్డి,డైరెక్టర్ గంగారం,అధికారులు మురలీధర్ గౌడ్,సొసైటీ సీఈఓ సంతోష్ రెడ్డి, వ్యవసాయ అధికారి ప్రదీప్ రెడ్డి,గ్రమ పెద్దలు,రైతులు సురేష్ రెడ్డి,సంతోష్, మహేందర్ రెడ్డి,పెద్ద సాయిలు, చిన్న సాయిలు, హన్మాండ్లు, లస్మయ్య, సుభాష్, మహేందర్, రాజయ్య, అంజయ్య మరియు సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ బియ్యం కాదు... పోర్టిఫైడ్ బియ్యం

- తహసిల్దార్ ఇబ్రహీం




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీలో ప్లాస్టిక్ బియ్యం వస్తున్నాయని కొంతమంది అపోహ పడుతున్నారు. ఈ విషయంపై తహసిల్దార్ అవగాహన కల్పించారు. ఇవి ప్లాస్టిక్ బియ్యం కాదు.. పోర్టిఫైడ్ బియ్యమని ఆయన తెలిపారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న సన్న బియ్యం లో ఒక క్వింటాలుకు ఒక కిలో పోర్టిఫైడ్ బియ్యం కలుపుతారని తెలిపారు. పోర్టిఫైడ్ బియ్యం గురించి అవగాహన కల్పిస్తూ మైక్రో న్యూట్రిషన్ సప్లిమెంట్స్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బీ 12, ఐరన్ కు సంబంధించిన పోషక విలువలు ఉంటాయని, బియ్యం కడిగేటపుడు ఇవి నీటిలో పైకి తేలుతాయని, అనంతరం కొద్దిసేపటికి కరుగుతాయని వివరించారు. దొడ్డు బియ్యం ఎక్కువగా ఎవరు తినకపోవడంతో ప్రజల్లో పలు అనుమానాలతో కూడిన అవగాహన రాహిత్యమని తెలిపారు. రేషన్ లబ్ధిదారులు ఇవి ప్లాస్టిక్ బియ్యం అనుకొంటున్నారని విటమిన్ల లోపం లేకుండా ఇవి తప్పక తినాలని తాసిల్దార్ సూచించారు.

# ప్రభుత్వ బడిని బలోపేతం చేద్దాం...

- ప్రభుత్వ బడి పిలుస్తుంది-మన ఉరి బడిలోనే మన పిల్లల్ని చదివిద్దాం
- చదువుకోవడం పిల్లల హక్కు చదివించడం పెద్దల బాధ్యత
- తెలంగాణలో బడిబాట కార్యక్రమానికి రంగం సిద్ధం





**గుండాల క్రైమ్ మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండల పరిధిలోని సుద్దాల గ్రామంలో జడ్పీ ఎచ్ ఎస్ హై స్కూల్ సుద్దాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ పడిబాట కార్యక్రమాన్ని ర్యాలీ చేసి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి మన్నే అగ్గి రాములు మాట్లాడుతూ మన ప్రభుత్వం బడిలోనే మన పిల్లలను చదివించడం తల్లిదండ్రులుగా మన హక్కు అని ప్రైవేట్ బడులకు పంపే తల్లిదండ్రులు ఆలోచించి ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ప్రైవేట్ బడులకు దీటుగా విద్యను అందిస్తామని మన ఊరు మన బడి ఆవశ్యకత తెలియజేసి మన ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని కోరారు. విద్యను అభివృద్ధి చేస్తే సమాజం బాగుపడుతుందని చెప్పారు.స్వచ్ఛంద విద్యా మరియు విద్యార్థుల ప్రభుత్వ పాఠశాలల బలోపేతం ,నూతన విద్యా సంవత్సరం 2025-26 విద్యా సంవత్సరానికి గాను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుద్దాలలో విద్యార్థిని విద్యార్థుల ప్రవేశాల కోసం ఉపాధి హామీ కూలీలతో చర్చిస్తున్నటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు విద్యనందిస్తామని ఉపాధ్యాయులు హామీ ఇవ్వడం జరిగింది.2025,26 ప్రారంభం సందర్భంగా బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పించుకునే తలంపుతో బడి బాట మొదటిరోజు కార్యక్రమంలో భాగంగా మంగళవారం హై స్కూల్ పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులును కలుసుకుని పిల్లలందరిని తమ పాఠశాలలోనే చేర్పించాలని విజ్ఞప్తి చేసారు.పాఠశాల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మన్నె అగ్గి రాములు, ప్రసన్న, నగేష్ మల్సూర్,అమరేందర్ బసవలింగం రాఘవేందర్ వసుంధర,వెంకన్న మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడి పిలుస్తుంది మన ఊరి బడిలోనే మన పిల్లల్ని చదివిద్దాం

- చదువుకోవడం పిల్లల హక్కు చదివించడం పెద్దల బాధ్యత
- పిల్లలను తమ బడిలో చేర్పించండి.. మంచి విద్యాబుద్ధులు నేర్పిస్తాము
- ముందస్తు బడిబాట కార్యక్రమం చేపట్టారు సర్కారు బడి మాస్టర్లు







**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా :**గుండాల మండలం నూనెగూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో చదువు మంచిగా చెప్తున్నా గత సంవత్సరము విద్యార్థులు ఎవరు చేరలేదు అందరూ ప్రైవేట్ స్కూల్లో చేరుతున్నారు..ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కునే పనిలో పడ్డారు ఆ పాఠశాల టీచర్లు ముందుగా ఎంతమంది ప్రైవేట్ స్కూలుకు వెళ్తున్నారు అనేది గ్రామంలో సర్వే చేసి తెలుసుకున్నారు. గ్రామ పెద్దలకు ప్రైవేట్ పాఠశాలలు చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఆహ్వానం పంపినారు. వారందరూ కలిసి మంగళవారము ఉదయం 10 గంటలకు ప్రాథమిక పాఠశాల నూనె గూడెంలో ముందస్తు బడిబాట అవగాహన కార్యక్రమం పాఠశాల హెడ్మాస్టర్ ఉషా కిరణ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుండాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విలువలతో కూడిన విద్య అందుతుందని ప్రైవేట్ మోజులో పడి డబ్బులు వృధా చేసుకోవద్దని అన్నారు ఇంకా ప్రభుత్వ పాఠశాలలో రెండు జతల ఏకరూప దుస్తులు,ఉచిత పాఠ్యపుస్తకాలు,వర్క్ బుక్స్,వారానికి మూడు కోడిగుడ్లతో నాణ్యమైన భోజనం అందిస్తామని అన్ని సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలలోనే ఉంటాయని తెలుపుతూ మీ పిల్లలను ఈ పాఠశాలలో చేర్పించాలని కోరారు.గ్రామ పెద్దలు రిటైర్డ్ టీచర్ అండెం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని నేను ఈ స్థాయికి వచ్చానని ప్రభుత్వ పాఠశాలలోనే ఒత్తిడి లేకుండా , అవగాహనతో కూడిన మంచి విద్య అందుతుందని తెలుపుతూ ఈపాఠశాలలో విద్యార్థులను చేర్పించడానికి పూర్తి సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సి ఆర్ పి దేవనబోయిన లింగయ్య,ఉపాధ్యాయురాలు పి స్రవంతి,పంచాయతీ సెక్రెటరీ,ప్రియాంక,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బి శాంతమ్మ,మద్దెపురం పరశురాములు,ఏ రాజశేఖర్ రెడ్డి,మల్లారెడ్డి,బి శివ రాణి, బి కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# సన్నా బియ్యం పంపిణీలో సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రానిది -బిజెపి



**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూర్ మండలం కొండాపురం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలనీ చేయూత,మహాలక్ష్మీ పథకాలను అమలు చేయాలనీ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమం చేపట్టింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న భారతీయ జనతా యువమోర్చా రాష్ట్రా నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి ,బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబెర్ నకిరేకంటి లింగస్వామి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం అమలు కానీ హామీలను చెప్పి ప్రజలతో ఓట్లు వేయించుకొని నేడు అమలు చేయకుండా మోసం చేసిందన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీల అమలు ఒత్తిడి చేసేందుకే బిజెపి పోరాటం చేస్తుందని,ఆరు గ్యారెంటిలో ప్రధానమైన చేయూత ,మహాలక్ష్మి పథకాలను ఏడాది కాలం గడిచిపోయినా అమలు చేయలేదని తక్షణమే వాటిని అమలు చేయాలనీ కోరుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి లబ్ధిదారులతో దరఖాస్తులుస్వీకరిస్తున్నామన్నారు.ఆ దరఖాస్తులను జిల్లా కలెక్టర్ గారిని కలిసి అందజేస్తామని అన్నారు.ప్రజలు రేవంత్ రెడ్డిని గెలిపించలేదు,కేసీఆర్ ను ఓడించారు.కానీ పదినెలల్లోనే రేవంత్ ప్రజల్లో పలుచన అయ్యారు.కాంగ్రెస్ అంటేనే స్కాములమయం. సొంత మంత్రులు జైలుకు పోయిన చరిత్ర వారిది.బీహార్ వెళ్లి మమ్మల్ని గెలిపించండని రాహుల్ గాంధీ అడుగుతున్నారు.మిమ్మల్ని గెలిపిస్తే తెలంగాణలో, హిమాచల్ ప్రదేశ్లో, కర్ణాటకలో ఏం చేస్తున్నారు. లంచం ఇస్తే తప్ప రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది.కాంగ్రెస్ ఇచ్చిన హామీల మీద, చేస్తున్న మోసాల మీద కాంగ్రెస్ నాయకులు చర్చకు సిద్ధమా అని సవాలు చేస్తున్నామన్నారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.ఆందోళన చేస్తున్న విద్యార్థులపై ఈ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే త్వరలోనే వీరికీ కేసీఆర్ కి పట్టిన గతే పడుతుంది. యూనివర్సిటీకి వెళ్లి విద్యార్థులకు అండగా ఉంటామని రాహుల్ గాంధీ చెప్పారు.విద్యార్థులపై దాడి కాంగ్రెస్ రెండు నాల్కల ధోరణికి నిదర్శనం.ఎక్కడా అప్పు పుట్టడం లేదన్న రేవంత్ పైసల కోసం సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్ముతున్నాడు.ఇందిరమ్మ ఇచ్చింది అని చెప్పి, నిరంతరం ఇందిర జపం చేస్తూ పర్యావరణ వినాశనం చెయ్యడమే ఇందిరమ్మ రాజ్యం అన్నారు.దసన్న బియ్యం విషయంలో కిలోకు ?40 ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కలిపింది ?10 మాత్రమే కలిపి ఇస్తుందన్నారు.సన్నబియ్యం ఖర్చుభరించేది పూర్తిగా కేంద్ర ప్రభుత్వానిదే అన్నారు.మోదీ ప్రభుత్వం కరోనా సమయం నుంచి ఉచితంగా 5 కిలోలు (అదనపు 1కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వానిది.)ఏడాదికి ?10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నది మోదీ సర్కార్. సన్న బియ్యం పథకాన్ని రేషన్ షాపుల్ల దగ్గర కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులతో ప్రారంభించడం సిగ్గు చేటన్నారు.బియ్యంలో నాణ్యత లోపించిన దొడ్డు బియ్యాన్ని సన్న బియ్యంగా గ్రేడింగ్ చేసి కల్తీ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నా రెవిన్యూ %డ% సివిల్ సప్లై అధికారులు వారిపై చర్యలు తీసుకోక వారి నుండి కమిషన్ల కోసం కుమ్మకై దోచుకుంటున్నారన్నారు.ప్రతి రేషన్ షాప్ దగ్గర 5కిలోలు ఇచ్చే భారత ప్రధాని శ్రీ నరేంద్రమోడీ గారి ఫ్లెక్సీ పెట్టకుండా కాంగ్రెస్ నాయకుల,కార్యకర్తల ఫోటోలు పెట్టడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బూత్ అధ్యక్షులు గిరి శివ కుమార్ గౌడ్ ,మండల ఉపాధ్యక్షులు జెట్టి యాదయ్య గారు , నలపరాజు యాదగిరి గారు,గ్రామ బిజెపి నాయకులు శిలువేరు వెంకన్న గారు , ఉప్పునూతల చంద్రయ్య ,గడ్డం సందీప్ , అంజయ్య గారు , ఉప్పునూతల సాయి మరియు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసిన

## కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు

**సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 08(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల జనగాం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని 4410018 నెంబర్ గల రేషన్ షాపులో మంగళవారం రోజున ప్రారంభించి లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది.అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదల కోసం మహత్తరమైన పథాకానికి శ్రీకారం చుట్టారని అన్నారు. రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యాన్ని సరఫరా చేయడం ఈ పథకం పేదల గుండెల్లో నిలుస్తుందన్నారు.ఈ పథకం పేద ప్రజల కడుపు నింపడానికే 80 శాతానికి పైగా బడుగు, బలహీన, దళిత, గిరిజన, మైనారిటీ నిరుపేద ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు.పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమని అన్నారు.సన్నబియ్యం సరఫరాలో ఎలాంటి అవకతవకలు జరగనివ్వొద్దు. గోదాముల నుంచి బియ్యం రవాణా, రేషన్ షాపుల నుంచి లబ్ధిదారులకు పంపిణీ చేయడంలో ఏమైనా లోటుపాట్లు ఉంటే సరి చేయాలి అని ప్రజల నుంచి ఏమైనా ఫిర్యాదులుంటే పరిష్కరించాలని.అధికారుల్ని కోరడం జరిగింది. రేషన్ షాపు డీలర్ల సంఘం యాదద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు ఐతరాజు యాదయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశానికి ఆదర్శమని పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న మాదిరిగా గానే రేషన్ డీలర్ల కుటుంబాల్ని అన్ని విధాలుగా ఆదుకోవాలి అని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా రేషన్ డీలర్లకు నెలకు కనీస గౌరవ వేతనం 5000/- ఇస్తూ ప్రతి క్వింటాలుకు 300 రూపాయలు కమిషన్ చెల్లించాలి అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నీ కోరడం జరిగింది.లబ్ధిదారులు అందరు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ గడ్డం శంకరయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు మహమ్మద్ కాలేక్,గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం వెంకయ్య,గడ్డం మల్లయ్య,ఎర్ర లక్ష్మయ్య,గొందిగల్ల యాదయ్య, చుక్క వీరయ్య,సీపీఐ కార్యదర్శి కప్పల నర్సింహ,మాజీ ఎంపీటీసీ సభ్యులు గడ్డం పెంటయ్య,బక్కతట్ల వెంకటేశ్,మాజీ వార్డు సభ్యులు మంచాల ఏసు,బెల్లంకొండ నర్సింహ, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎదటి తిరుమలేష్,తండా యాదయ్య,జైపాల్ రెడ్డి,కొండూరు నర్సింహ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.







# మర్రిగూడ ఉపాధికి బాస్ కరువు..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో జరుగుతున్న పనులలో జిల్లాలోనే ఎక్కువ ఖర్చు జరిపిన మండలాలలో మొదటి వరుసలో ఉండే మర్రిగూడకు నేడు ఎపిఓ కరువయ్యారు.. గతంలో ఇక్కడ పనిచేసిన వెంకటేశం నాంపల్లి మండలానికి ట్రాన్స్ఫర్ అయ్యారు. ఆయన ట్రాన్స్ఫర్ అయి కూడా సుమారు సంవత్సర కాలం కావస్తుంది.. ఇలా అనేక మార్లు ఇక్కడ ఎపిఓ సీట్ కు నెలల తరబడి ఇంచార్జ్ లే ఫుల్ ఛార్జ్ లా పనిచేస్తున్నారు.. అధిక పని వత్తిడి ఉండే ఈ మండలంలో డబల్ డ్యూటీలు సరి కాదని మండల వాసులు అంటున్నారు.. అత్త వేషం కొడలి వేషం ఒకరే వెయ్యటం, సామాజిక తనిఖీలో వెలుగు చూసే అవినీతిలకు ఇదే పెద్ద సాకు కావటం సిబ్బందికి వరంగా మారిందనే చెప్పుకోవాలి.. అవినీతి లేని మండలంగా మర్రిగూడ ఎన్నో సార్లు జిల్లా స్థాయిలో పేరు తెచ్చుకుందని చెప్పుకోవచ్చు.. అలాంటి మంచి పేరున్న మండలానికి బాస్ లేకపోవడంతో అవినీతి జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయంటున్నారు స్థానికులు.. క్షేత్ర స్థాయి సిబ్బంది తమ పరిధిలో న్యాయంగా పనిచేస్తున్నప్పటికి, పర్యవేక్షణ నిర్లక్ష్యం పొరపాట్లకు దారితియ్యవచ్చని చర్చ.. జిల్లాలోనే మ్యాన్ డేస్ అధికంగా ఉండే మండలాలలో మర్రిగూడ మొదటి స్థానంలో ఉందనడంలో ఏమాత్రం సందేహం లేదు.. అలాంటి మండలం ఇలాంటి కారణాల చేత వెనుకబడటం, ప్రభుత్వం అందించే ఉపాధిని ప్రజలకు దూరం చెయ్యటమవుతుందని అనుకుంటున్నారు మండల ప్రజలు.. ఇంచార్జ్ గా వ్యవహరిస్తున్న ఈసి వివేక్, రెండేసి పనులను చూడటం కూడా ఇబ్బందే అంటున్నారు కూలీలు.. కావున మర్రిగూడ మండలానికి ఎపిఓ ను వెంటనే ఇవ్వాలని జిల్లా ఉన్నత అధికారులను ప్రజలు కోరుతున్నారు..

# రాజీవ్ యువ వికాసం ఆన్లైన్ పత్రాలను అందజేయాలి



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండలంలో రాజీవ్ యువవికాసం క్రింద ఆన్లైన్లో దరఖాస్తు చేసిన లబ్ధిదారులందరు ఎంపీడీఓ కార్యాలయంలో ఉన్న ప్రజా పాలనా కేంద్రంలో ఆన్లైన్ హార్డ్ కాపీస్ తప్పకుండ అందజేయాలని ఎంపీడీవో పి.సునీత కోరారు. పథకానికి ఈనెల 14వ తేదీ వరకు దరఖాస్తు చేసి కార్యాలయంలో అందజేయాలని కోరారు. ఈ నెల 8వ తేదీ వరకు మండలంలో 999 మంది దరఖాస్తు చేయగా కేవలం 222 మంది మాత్రమే హార్డ్ కాపీలను కార్యాలయంలో అందజేశారని ఒక ప్రకటనలో తెలిపారు.



## సన్న బియ్యం పంపిణీలో కేంద్రమే కీలకం

**బి జె పి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నామాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రేషన్ బియ్యం పంపిణీ చేయించడం జరిగింది పల్లె మోహన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉచిత పంపిణీ సన్నపు బియ్యాన్ని ప్రజలకు వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతి కిలో బియ్యానికి 40 రూపాయలు అందిస్తున్నప్పటికీ ఈ తెలంగాణ ప్రభుత్వం కేవలం పది రూపాయలు చెల్లిస్తూ ప్రతి ఒక్క వ్యక్తికి 6 కిలోల బియ్యం ఇస్తున్నట్టుగా కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నట్లు విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది .అయితే ప్రతి ఒక్క వ్యక్తికి ఆరు కిలోలలో 5 కిలోలు కేంద్ర ప్రభుత్వం మోడీ ప్రభుత్వం ఇస్తున్నట్లు 1 కిలో బియ్యం మాత్రమే ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది తెలియజేశారు. కరోనా సమయం నుంచి ఇప్పటివరకు ఉచిత రేషన్ బియ్యం ఇస్తున్నది కేవలం కేంద్ర ప్రభుత్వం మోడీ ప్రభుత్వం మాత్రమే అని ప్రజలకు వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా కిషన్ మోర్చా ఉపాధ్యక్షుడు సంకిటి రవీందర్ రెడ్డి. సంకిటి సాయినాథ్ రెడ్డి, నునుగొప్పుల కొమురెల్లి, పాలోజి శ్రీరామ్, బూత్ అధ్యక్షురాలు పల్లె రజిత, దప్పు నరసయ్య, దండ వేణి రాజమ్మ, లింగంపల్లి రమేష్, దండవేణి మల్లయ్య, జిట్ట వేణి భూమయ్య పాల్గొన్నారు.

## వరంగల్ క్రాస్ రోడ్ లో సన్న బియ్యం పంపిణీ



**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ,వరంగల్ క్రాస్ రోడ్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డ్ ఉన్న కుటుంబాలకు అందజేస్తున్న సన్న బియ్యం పంపిణీ ఈరోజు కాంగ్రెస్,సిపిఐ పార్టీ ల ఆధ్వర్యంలో వరంగల్ క్రాస్ రోడ్ లో ప్రారంభించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా అందజేసిన ఈ సంక్షేమ పథకం పై ప్రజలు హర్షాతి రేఖాలను వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్,పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,సహదేవ్,నవీన్ మరియు సి పి ఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి.సురేష్ సి పి ఐ నాయకులు దండి.రంగారావు,వెంపటి. సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పోషణ పక్షం కార్యక్రమాలను ప్రారంభించిన జిల్లా సంక్షేమ అధికారి డా,,భోనగిరి నరేష్...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):**జిల్లాలోని జగిత్యాల ప్రాజెక్టు పరిధిలోని తాటిపల్లి సెక్టార్ లోని మోరపల్లి గ్రామంలో జిల్లా సంక్షేమ అధికారి డా,,భోనగిరి నరేష్ పోషణ పక్షం కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డా,,భోనగిరి నరేష్ మాట్లాడుతూ తేది 08.04.2025 నుండి తేది 22.04.2025 వరకు 15రోజుల పాటు అన్ని అంగన్వాడీ సెంటర్ లలో పోషణ పక్షం కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి అని తెలపరు. ఇందులో భాగంగా గర్భిణీలకు, 2సం,,లలోపు చిన్నారులకు ఎత్తులు, బరువులు తీసి గ్రోత్ నమోదు చెయ్యడం జరిగింది. మొదటి 1000రోజుల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం జరిగింది. మొదటి 1000రోజులు అనగా గర్భం ధరించిన నుండి పాప/బాబుకి 2సం,,లు నిండే వరకు గర్భిణీ 9నెలలు 270రోజులు, 2సం,,ల వరకు పాప/బాబు 365౦365రోజులు ఇలా మొత్తం 1000రోజులలో బరువు, ఎత్తు వేగంగా పెరుగుతారు అని, 80% మెదడు అభివృద్ధి జరుగుతుందని, రోగ నిరోధకశక్తి కూడా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుంది అని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. పాప/బాబు పుట్టిన వెంటనే ఖచ్చితంగా గంటలోపు పాలు పట్టించాలని 6నెలలు నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని అవగాహన



కల్పించడం జరిగింది. ధరూర్ గ్రామంలో జగిత్యాల ప్రాజెక్టు సిడిపిఓ మమత పోషణ పక్షం కార్యక్రమాన్ని ప్రారంభించి తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్రాజెక్టు సిడిపిఓ మమత, గ్రామ స్పెషల్ ఆఫీసర్ నరేష్, సింగిల్ విండో ఛైర్మన్ మహిపాల్ రెడ్డి, పోషణ అభియాన్ జిల్లా కోర్డినేటర్ మధుకుమార్, సెక్టార్ సూపర్వైజర్ లావణ్య, %మీనా% అనుష, %ూవీవీ% శిరీష, అంగన్వాడీ టీచర్లు పద్మరాణి, జమున, శైలజ, అంగన్వాడీ ఆయాలు, ఆశ లు హేమలత, సత్యవాణి, %జూా% కరుణ, గర్భిణీలు, బాలింతలు, 2సం,,ల లోపు పిల్లలు, గ్రామస్తులు పాల్గొనరు.

# మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తాం.

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.**

**క్రైమ్ మిర్రర్, నల్గొండ బ్యూరో** మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఘనంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈనెల 11న నిర్వహించనున్న మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకల ఏర్పాట్ల విషయమై బీసీ సంఘాలు ,ఎస్సీ, ఎస్టీ ,ప్రజా సంఘాలు, తదితర సంఘాల ప్రతినిధులు, అధికారులతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ వేడుకల మాదిరిగానే జ్యోతిబాపూలే వేడుకలను సైతం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల మాదిరిగానే మహాత్మా జ్యోతిబాపూలే జయంతి రోజున ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని, వేడుకల సందర్భంగా స్టేజి పై రిజిస్టర్డ్ సంఘాల నుండి ఒక్కొక్కరిని మాట్లాడేందుకు



అనుమతించాలని, వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు నిధులు ఎక్కువగా కేటాయించాలని, పాఠశాల విద్యార్థులకు జ్యోతిబాపూలే చేసిన సేవలు తెలిసేలా అవగాహన కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా ఇన్చార్జి డీఆర్ఓ వై. అశోక్ రెడ్డి, జెడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి , గృహ నిర్మాణ శాఖ పీడీ రాజకుమార్, జిల్లా సహాయ బీసీ సంక్షేమ అధికారి సంజీవ్, వివిధ బీసీ సంఘాలు, ఎస్సీ, ఎస్టీ సంఘాలు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పోషణ పక్షానికి సహకరించండి

**ఐసిడిఎస్ పీఓ రేఖల మమత**

**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఏప్రిల్ 8 నుండి 22 వరకు నిర్వహించనున్న "పోషణ పక్షం" కార్యక్రమానికి అన్ని శాఖల భాగస్వామ్యం అవసరమని అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ రేఖల మమత పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎండి.యూసుఫ్ అధ్యక్షతన లైన్ డిపార్ట్మెంట్ల అధికారులతో కలిసి కన్వర్జెన్సీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడిన మమత, పోషణ అభియాన్ కార్యకలాపాలపై విస్తృతంగా వివరించారు. పిల్లలలో పోషణ స్థాయిని అంచనా వేయడంలో వయసుకు అనుగుణంగా ఎత్తు, బరువు, ఎత్తుకు తగ్గ బరువు వంటి సూచికలు ఎంత ముఖ్యమో వెల్లడించారు. మెప్మా రిసోర్స్ పర్సన్లు, స్వయం సహాయక సంఘాలు కార్యక్రమం విజయవంతానికి తగిన సహకారం అందించాలన్నారు.సమావేశంలో డిఇఇ వెంకన్న, ఆర్ఓ జి. జ్ఞానేశ్వరి, టీపీఎస్ అంజయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్లు వెంకటరమణ, ఎండి. జాఫర్, కిరణ్, వార్డు ఆఫీసర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పద్మావతి, సజ్మా, బ్లాక్ కోఆర్డినేటర్ కవితలు పాల్గొన్నారు.



# వైద్య సిబ్బంది సేవా దృక్పథంతో పని చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రజలకు వేగవంతంగా మెరుగైన వైద్యసేవలు అందించాలి
- గ్రామాలలో సాధారణ కాన్పులను ప్రోత్సహించేందుకు గర్భిణులకు అవగాహన కల్పించాలి
- లంకాసాగర్ ప్రాథమిక ఆర్యోగ్య కేంద్రంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజల పట్ల సేవా దృక్పథంతో పని చేసి, ప్రభుత్వ వైద్య సేవల పట్ల విశ్వాసం కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం పెనుబల్లి మండలం లంకాసాగర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్యసేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ల్యాబ్, ఆసుపత్రి నిర్వహణ మొదలగు వివిధ అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుత ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన విధానం మరింత మెరుగ్గా ఉండాలని, మనం ప్రజలకు సేవ చేయడం కోసం ఉన్నామనే ఆలోచనా విధానంతో పని చేయాలని, పేషెంట్లతో మర్యాదగా ప్రవర్తించడం, సేవా దృక్పథంతో పని చేయడం వైద్య శాఖలో చాలా అవసరమని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని, ఆసుపత్రి సిబ్బంది సకాలంలో హాజరు కావాలని అన్నారు. ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి, ఎన్ని సాధారణ, సిజేరియన్ ఆపరేషన్లను చేసింది అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, ఈ దిశగా మొదటి నుండే గర్భిణిలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, ప్రసవం దగ్గరికి వచ్చిన గర్భిణీ మహిళను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేయాలని అన్నారు. మందుల వివరాలు



ఎప్పటికప్పుడు నమోదు చేసుకొని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్కడా మందుల కొరత ఉండటానికి వీల్లేదని అన్నారు. ల్యాబరేటరీ పరిశీలించి, ఎన్ని రకాల పరీక్షలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. ల్యాబరేటరీ లో పరీక్షలకు కావాల్సిన పరికరాలు, మందుల లభ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. టేలీమానస్ నిర్వహణ గురించి, ఆసుపత్రిలో సౌకర్యాలు, సమస్యల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, వేంసూరు మండల తహసీల్దార్ గంటా ప్రతాప్, వైద్యాధికారులు డా. కిరణ్ కుమార్, పూలమ్మ, సుగుణదేవి, వాసు, నిర్మల కుమారి, కృష్ణవేణి, శ్రీను సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ పకడ్బందీగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రతి దరఖాస్తుకు, దరఖాస్తుదారునికి రశీదు అందించాలి
- ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు గడువు
- చిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** రాజీవ్ యువ వికాసం పథకం క్రింద వచ్చే దరఖాస్తుల స్వీకరణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తు స్వీకరణ ప్రక్రియను మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అప్లికేషన్లు సమర్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లను పరిశీలించారు. పలువురు దరఖాస్తుదారులతో కలెక్టర్ ముచ్చటించారు. ఏ యూనిట్ లను ఎంచుకున్నారు అని అప్లికేషన్లు క్షుణంగా చదివి పెట్టుకున్న యూనిట్ సంబంధించిన పనిలోఎంత మేరకు అనుభవం ఉన్నది ఎలాంటి కార్యచరణ చేసుకున్నారు కుటుంబ సభ్యుల తోడ్పాటు ఉందా అని కలెక్టర్ వాకాబు చేశారు. ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఉందని ఆన్ లైన్ లో దరఖాస్తు సమర్పించేందుకు ఇబ్బందులు ఉన్న వారు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లేదా సంబంధిత మండల ఎంపిడిఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్ లలో ఆఫ్ లైన్ దరఖాస్తులు కూడా సమర్పించవచ్చని కలెక్టర్ వివరించారు. ఆధార్ కార్డ్ రేషన్ కార్డ్ లేదా ఆదాయ ధృవీకరణ పత్రం కుల ధృవీకరణ పత్రంతో కలిపి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల స్వీకరణ కోసం 5 కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తు వివరాలను రిజిస్టర్ లో నమోదు చేస్తూ దరఖాస్తుదారులకు రశీదు అందించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి. వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఒక్కొక్క సామాజిక వర్గానికి విడివిడిగా ఒక రిజిస్టర్ లో వివరాలు నమోదు చేసి దరఖాస్తుదారులకు అప్లికేషన్ స్వీకరణ రశీద్ అందించాలని కలెక్టర్ సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకంలో 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు సబ్సిడీ యూనిట్లు లభిస్తాయని అభ్యర్థులకు వ్యవసాయేతర యూనిట్లకు 21 నుంచి 55 ఏళ్ళ వయస్సు ఉండాలని వ్యవసాయ యూనిట్లకు 60 సంవత్సరాల వరకు సడలింపు ఉందని అన్నారు. కలెక్టర్ పరిశీలన సందర్భంగా మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ షఫీ ఉల్లా సుజాత సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన శేరి సతీష్ రెడ్డి

**కూకట్ పల్లి, ఏప్రిల్ 08 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి మంగళవారం తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఆయన ప్రజాసేవలో స్పీకర్ పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల మైఖేల్, ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, అధ్యక్షులు డా. రఘునాథ్ బాబు అరిగేలా పాల్గొన్నారు. నేతల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర రాజకీయ పరిణామాలు, ప్రజా సమస్యలు, సామాజిక సేవా కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. శేరి సతీష్ రెడ్డి గతంలో నియోజకవర్గంలో చేపట్టిన సేవా కార్యక్రమాలను స్పీకర్ తో పంచుకోగా డా. రఘునాథ్ బాబు ఆధ్వర్యంలోని ఆదరణ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి కూడా సమగ్రంగా వివరించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ ఈ సందర్భంగా వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల కోసం పనిచేసే ప్రతి ప్రయత్నానికి తన పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.

# కాంగ్రెస్ నాయకుడి పై కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులను వేధిస్తున్నాడని కెపిహెచ్బి పీఎస్ లో కేసు నమోదు

- మహిళలను గౌరవిస్తాననే కాంగ్రెస్ పార్టీ మహిళలను వేధిస్తున్నారు
- మహిళలను వేధించే వారిని కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించాలి



**కూకట్ పల్లి, ఏప్రిల్ 08 (క్రైమ్ మిర్రర్) :** మహిళలను గౌరవిస్తామని మాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంత పార్టీ కార్యకర్తలపైనే అసభ్యంగా మాట్లాడితే వారికి అండగా నిలిచి నాయకుడే కరువైనట్లుగా పరిస్థితులు నెలకొన్నాయి. బాధితుల వివరాల ప్రకారం కాంగ్రెస్ నాయకులు గాదే శివ చౌదరి అనే వ్యక్తి మహిళా కార్యకర్తలను వేధిస్తున్నాడని కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కాంగ్రెస్ నాయకుడు గాదె శివ చౌదరిపై కెపిహెచ్బి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా సమాచారం. గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులను కార్యకర్తల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం వల్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతని వద్ద నుండి ఫోన్ సీజ్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా విశ్వవర్గాల సమాచారం. ఇతను మహిళల పట్ల ప్రవర్తిస్తున్న ఆగడాలను అరికట్టాలంటే కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించాలని, పార్టీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఇప్పటికే హై కమాండ్ కు సమాచారం పంపినట్లుగా బాధితులు తెలుపుతున్నారు. ఇంతేకాక గతంలో బాలాజీ నగర్ లో మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించినందుకు కాలనీవాసులు ఇల్లు ఖాళీ చేసి పంపించినట్లుగా బాధితులు తెలుపుతున్నారు.

# తెనుగు బస్తీ లో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి

ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



బాలానగర్, ఏప్రిల్ 08 (క్రైమ్ మిర్రర్) : ఫతేనగర్ డివిజన్ పరిధిలోగల తెలుగు బస్తీలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని స్థానిక కార్పొరేటర్ పండల సతీష్ గౌడ్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలో గల తెలుగు బస్తీలో నెలకొన్న స్థానిక సమస్యలపై ఏఈ రాధాకృష్ణ, కార్పొరేటర్ సతీష్ గౌడ్ పర్యటించారు. బస్తీలో ఉన్న రోడ్లు కొంత భాగం దెబ్బతిన్నడంతో నూతన రోడ్లు వేయించాలని, రాత్రి వీలలో వీధిదీపాలు వెలగకపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే ఈ పనులను చేపించాలని కార్పొరేటర్ దృష్టికి స్థానిక ప్రజలు తీసుకొని వచ్చారు. స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తారని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కంచి స్వామి కంచి పాండు శ్యామ్ గౌడ్, రాము గౌడ్, కోట సురేష్,కోట కమల్, కోట కృష్ణ చైతన్య తదితరులు పాల్గొనారు.

## గంధ మల్ల యాదగిరి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ఆన్ పాసివ్ కంపెనీ ఫౌండర్లు



కూకట్ పల్లి, ఏప్రిల్ 08 (క్రైమ్ మిర్రర్): సిద్దిపేట్ జిల్లా, నంగునూరు మండలం, నర్మేట గ్రామ వాసి అయిన గంధ మల్ల యాదగిరి అనారోగ్యంతో ఇటీవల ప్రమోదించారు. గతంలో యాదగిరి 2022లో ఆన్ పాసివ్ కంపెనీలో ఒక ఫౌండర్ గా చేరారు. అప్పలాయ చేరువు గట్టు అశోక్ ఫౌండర్ గ్రూపులో యాదగిరిని చేర్పించారు. కావున ఆ ఫౌండర్ మిత్రులు అందరు కలిసి గంధ మల్ల యాదగిరి కుటుంబాన్ని పరామర్శించి రూ. 14,500 వేల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేశారు.

## ఆమరణ దీక్ష చేస్తున్న బీసీ ఆజాద్ జేఏసీ చైర్మన్ బత్తుల సిద్దేశ్వర కి సంఘీభావం

కూకట్ పల్లి, ఏప్రిల్ 08 (క్రైమ్ మిర్రర్) : ఢిల్లీ లో ఆమరణ దీక్ష చేస్తున్న బీసీ ఆజాద్ జెఎసి చైర్మన్ బత్తుల సిద్దేశ్వర కి సంఘీభావం తెలుపుతూ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో అల్లా రామకృష్ణ అధ్వర్యంలో బీసీ సంఘాల నాయకులు మెకపోతుల నరేందర్ గౌడ్, ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్, సామాజికవేత్త విప్లవ నాయకులు గద్దం మొహన్ రెడ్డి, హిందూ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతలగారి వెంకటస్వామి, ఉపాధ్యక్షులు బత్తుల రాం నర్సయ్య, విప్లవ నాయకులు మూర్తి, పర్వతాల సతీష్ కుమార్ తదితరులు సంఘీభావం తెలిపారు.



# ఘనంగా బిజెపి పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ముఖ్యఅతిథిగా హాజరైన వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి, ఏప్రిల్ 08 (క్రైమ్ మిర్రర్) : రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు పులిగోల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అల్లాపూర్ డివిజన్ లో డివిజన్ అధ్యక్షుడు విజయ్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ 45'వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొనగా వారికి డివిజన్ నాయకులు ఘన స్వాగతం పలికారు. వివేకానంద నగర్ పోలింగ్ బూత్ అధ్యక్షుడు సాయి చంద్ బిజెపి జెండాను ఆవిష్కరించగా డివిజన్ నాయకులు కార్యకర్తలు అందరూ భారత్ మాతాకీ జై ! బిజెపి జిందాబాద్ ! అని జయ జయ నినాదాలు చేశారు. అనంతరం ఆనాడు పార్టీ కోసం అమరులైన నాయకులను, కార్యకర్తలను వారు చేసిన ప్రాణ త్యాగాలను గుర్తు చేసుకుని వారికి నివాళులర్పించారు. పార్టీ కోసం అనుక్షణం కష్టపడే కార్యకర్తలు పార్టీ దృష్టిలో ఉంటారని, వారికి సరైన సమయంలో మంచి సముచిత స్థానం కల్పిస్తారని తొందరపాటు నిర్ణయాలు మంచివి కావని తెలియజేస్తూ, ఉచిత వ్యాక్సిన్, ఐదు సంవత్సరాలు 80 కోట్ల మంది ప్రజలకు ఉచితరేషన్ ఇచ్చిన ఘనత నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వాన్ని దేనని, రాష్ట్ర ప్రజలు భారతీయ జనతా పార్టీని రోజు రోజుకు ఆదరిస్తున్నారని దానికి ఉదాహరణ మొన్న జరిగినటువంటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు సీట్లను కైవసం చేసుకోవడం అని రాజేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, వివేకానంద నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల అట్టడుగు వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి, ఏప్రిల్ 08 (క్రైమ్ మిర్రర్) : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కార్పొరేటర్లతో ఈనెల 27వ తేదీన జరగబోవు బీఆర్ఎస్ బహిరంగ సభకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వల్ల అట్టడుగు వర్గాల నుంచి ఉన్నత స్థాయి వర్గాల వరకు అందరూ తీవ్రంగా నష్టపోతున్నారని, ఈ ప్రజా వ్యతిరేక పాలనను ప్రతి ఒక్కరికి తెలిసేలా ఎండగట్టాలని, నేడు చిరు వ్యాపారస్తులు, చిన్నచిన్న ఉద్యోగాలు చేసుకునే వారు కూడా ఎంతో సతమతమవు ఉన్నారని అన్నారు. ఈనెల 27వ తేదీన జరుగు పార్టీ బహిరంగ సభకు కార్యకర్తలు, నాయకులు ప్రజలను స్వచ్ఛందంగా విచ్చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు ముద్దము నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, పగుడాల శిరీష బాబురావు, మందడి శ్రీనివాసరావు, సబియా గౌసుద్దీన్, మహేశ్వరి శ్రీహరి, మాజీ కార్పొరేటర్లు తూముశ్రావణ్ కుమార్, పగడాల బాబురావు, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసిద్ది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు

ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలను సూచిస్తున్న కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్




కోదాడ ఏప్రిల్ 08 (క్రైమ్ మిర్రర్): ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ ఆటోలను నిర్లక్ష్యంగా నడిపిన డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామనీ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ హెచ్చరించారు. కోదాడ పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద కార్లు, ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ట్రాఫిక్ ఎస్సై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఆటోలు, మినీ టాటా ఏసీ వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. హైవేలో వెళ్లేటప్పుడు యూటర్న్ వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆటోలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారంఅందించాలన్నారు..ప్రజలకు ఇబ్బంది కలిగించే ఆకతాయిలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రైవర్లంతా డ్రైవింగ్ లైసెన్స్-ఆర్సీ ఉంచుకోవాలని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న ఆటోలను కట్టడి చేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఖయ్యూం, హెడ్ కానిస్టేబుల్ రామయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పోషకాహారం పై అవగాహన

క్రైమ్ మిర్రర్ పెగడపల్లి : నంచర్ల రెండవ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షంలో భాగంగా గర్భిణీ స్త్రీలు గర్భిణీ బాలింతలకు అలాగే బరువు తక్కువ ఉన్న పిల్లల తల్లిదండ్రులకు పోషకాహారం గురించి అవగాహన కల్పించడం కోసం సమావేశం ఏర్పరచడం జరిగింది. దీనిలో భాగంగా అంగన్వాడీ టీచర్ ఎడ్ల ఉమారాణి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది



# సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరం

**తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్నబియ్యం పథకంలో భాగంగా నేడు నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో తెల్లరేషన్ కార్డ్ లబ్ధిదారుడు , దళిత వ్యక్తి , పట్ల జనార్ధన్ ఇంట్లో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం , తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి సన్న బియ్యం భోజనం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ " తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం పెదవాళ్లకు ఎంతో మేలు చేస్తుందన్నారు. గతంలో దొడ్డ బియ్యం తినలేక దళారులకు అమ్ముకుని ,మళ్ళీ సన్నబియ్యం కొనుక్కుని తినే పరిస్థితి ఉండేదన్నారు. గతంలో ఆ పథకం దళారులకు మాత్రమే మేలు చేసేదని ఆయన వివరించారు. పేదవాడు మూడు పూటలా కడుపునిండా అన్నం తినే విధంగా రేవంత్ రెడ్డి సారథ్యంలో సన్నబియ్యం పథకం ప్రారంభించడం జరిగిందని ఆయన చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం పెదవాళ్లకు మేలు చేసే ప్రభుత్వంగా పని చేస్తుందని ఆయన తెలిపారు. సన్నబియ్యం పథకాన్ని పక్క ప్రణాళికతో అమలు చేస్తున్న రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఉన్నతాధికారులను తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో





మదర్ డైరీ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి , ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు వనమ వెంకటేశ్వర్లు , ఎంపీడీవో విజయలక్ష్మి, యం ఆర్ ఓ కృష్ణ నాయక్, సీఐ నాగరాజు, ఎస్సై ధర్మ,గుడిపాటి లక్ష్మీ నరసింహ, మాజీ మార్కెట్ చైర్మన్ కటం వెంకటేష్,పల్లపు బుద్ధుడు, చిన్న మల్లయ్య,మెట్టు మనోహర్, తదితరులు పాల్గొన్నారు

## ప్రజలు తమ ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర**




**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలు తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నదప్పుడే ఆరోగ్యంగా ఉంటారని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు. మంగళవారం కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ జేఎన్ఆర్ఎం కాలనీలో ఇంట్లో నుంచి వచ్చే చెత్తను ప్రతి రోజు ఇంటి వద్దకు వచ్చే స్వచ్ఛ ఆటో కార్మికులకు అందించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా వేరు చేసేందుకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇంట్లో నుంచి వచ్చే రోజువారి చెత్తను స్వచ్ఛ ఆటోకి ఇవ్వాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త పారవేయడం నిషేధించి స్వచ్ఛ బండ్లగూడ జాగీరు కోసం సహకరించాలని కోరారు. రహదారిపై వ్యాపారదారులు కట్టుకున్న అక్రమ కట్టడాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ జి.వెంకట్‌రెడ్డి, శానిటరీ జవాన్లు నరేందర్, సుభాష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రాజీవ్ యువ వికాస్ పథకానికి ధరఖాస్తులు చేసుకోవాలి

**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర**



**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రాజీవ్ యువ వికాస్ పథకానికి ధరఖాస్తులు చేసుకోవాలి బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు. ఈ నెల 14వ తేదీవరకు కిస్మత్‌పూర్‌లోని కార్పొరేషన్ కార్యాలయంలో అభ్యర్థుల నుంచి ధరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. ఆధార్ కార్డు, కుల ధవీకరణ పత్రం, ఆధాయం ధవీకరణ పత్రం, ఆహార భద్రత కార్డు, వికలాంగులకు వికలాంగుల ధవీకరణ పత్రం, విద్య అర్హతలు, ఏదైనా ట్రైనింగ్ పొందిన ధృవీకరణ పత్రం, డ్రైవింగ్ లైసెన్స్ జత చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ/ఈడబ్ల్యుఎస్ వర్గాలు ధరఖాస్తు చేసుకోని ప్రభుత్వం అందజేస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేడు యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమం

**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించనున్నారు. ఇబ్రహీంబాగ్‌లోని వాసవీ ఇంజనీరింగ్ కాలేజీలో ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దాదాపు 20 ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ హాజరై దిశానిర్దేశం చేయనున్నారు.

## కోకాపేట్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత



**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే వాటిని గుర్తించి కూల్చివేయడం జరుగుతుందని రెవెన్యూ అధికారులు వెల్లడించారు. గండిపేట మండలం కోకాపేట్ సర్వే నెంబర్ 100లో అక్రమ నిర్మాణాలను మంగళవారం కూల్చివేశారు. ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి యద్దేశ్చగా నిర్మాణాలు చేపడుతుండడంతో స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అక్రమ నిర్మాణాలను కూల్చివేవారు. ఇందులో వ్యాపార సముదాయాలు నిర్మాణాలు సైతం ఉన్నాయన్నారు. తెల్లవారుజామునే రంగంలోకి దిగిన అధికారులు భారీ పోలీసుల బందోబస్తు మధ్య కూల్చివేతలను చేపట్టారు.

## విద్యుత్ స్తంభానికి చెలరేగిన మంటలు

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రమాదవశాత్తు ఓ విద్యుత్ స్తంభానికి మంటలు చెలరేగాయి. రాజేంద్రనగర్ డైరీ ఫామ్ వద్ద ఒక విద్యుత్ స్తంభంపై విద్యుత్ తీగలు ఆనుకోని విద్యుత్ ఘాతంతో భారీగా మంటలు చెలరేగాయి. మంటలను చూసిన స్థానికులు విద్యుత్ అధికారులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకోని విద్యుత్ సరఫరాను నిలిపి వేసి మరమ్మత్తులు ప్రారంభించారు. ఈ ఘటన కారణంగా స్థానికంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ట్రాఫిక్ సిబ్బంది అక్కడకు చేరుకోని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.



## శ్రీరామ్‌నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు మాల్యాద్రినాయుడు

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలు డ్రైనేజీల్లో చెత్తచెదారాలు, వ్యర్థాలను వేయవద్దు అని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు మాల్యాద్రినాయుడు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ్‌నగర్ కాలనీ త్రివేణి స్కూల్ ప్రాంతంలో పొంగిపొర్లుతున్న డ్రైనేజీ సమస్యను మంగళవారం సిబ్బందిచేత శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రివేణి పాఠశాల ప్రాంతంలో తరచు డ్రైనేజీలు నిండుకోని నీరంతా రోడ్లపై ప్రవహిస్తుందన్నారు. ఈ కారణంగా స్థానికులతో పాటు పాఠశాల విద్యార్థులకు సైతం ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. సమస్యను పరిశీలించి అధికారులను పిలిపించి డ్రైనేజీలను శుభ్రం చేయించి సమస్యను పరిష్కరించామన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోని వాటి పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

